220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన సీఎం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం మండలం వేణుగోపాల పురం వద్ద సుమారు రూ.179 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన 220/132/33 కిలోవాట్ల విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి శంకుస్థాపన చేశారు. సిఎం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో మంగళ వారం ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక ఒంటితాడి అగ్రహారం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా వివిధ రకాల విద్యుత్ సమస్యలు పరిష్కరించబడతాయి. రైతులకు, పారిశ్రామిక, వాణిజ్య, గృహ అవసరాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా జరుగుతుంది. ముఖ్యంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఈ సబ్ స్టేషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సబ్‌స్టేషన్ వల్ల విజయనగరం, గజపతి నగరం, బొండపల్లి, నెల్లిమర్ల, గుర్ల, గరివిడి మండలాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేయడమే కాకుండా, లో వోల్టేజీ సమస్య పరిష్కరించబడుతుంది. భవిష్య త్తులో రాబోయే పరిశ్రమలకు కూడా ఇది ఉపకరిస్తుంది. దీనిద్వారా గరివిడి ఉప కేంద్రానికి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడమే కాకుండా, పెందుర్తి ఉపకేంద్రాలకు ప్రత్యామ్నాయంగా మారుతుంది.

అభివృద్ధికి దోహదం
డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ఈ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం పూర్తి అయితే, వ్యవసాయానికి పగటిపూటే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్లకు, సోలార్ విద్యుత్ ప్లాంట్లకు శంకుస్థాపన చేయడం రాష్ట్రానికి శుభపరిణామంగా పేర్కొన్నారు. రాష్ట్రాభి వృద్ధికి ఇంది ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వేణుగోపాలపురం వద్ద నిర్మించ దలపెట్టిన 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ జిల్లా అభివృద్ధికి మేలుమలుపుగా పేర్కొన్నారు. వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక, గృహ అవసరాలు తీరడమే కాకుండా వేసవిలో కూడా విద్యుత్ సమస్యలు ఉండవని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం జిల్లా అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తోందని ఈ సందర్భంగా కోలగట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం కార్పొరేషన్ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎల్ఎన్ రాజు, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ కెవి సూర్యనారాయణరాజు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, ఎపి ట్రాన్స్‌కో ఎస్ఈ బి.కోటేశ్వర్రావు, పలువురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గరివిడి : పట్టణంలో ఉన్న అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో మంగళ వారం మధ్యాహ్నం స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి శాసనసభ్యులు, అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ యస్.నాగ లక్ష్మి విజయనగరం నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలకడం ద్వారా విద్యార్థుల మధ్య ఆరోగ్యవంతమైన వాతావరణం నెలకొంటుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, విద్యార్థి యొక్క దిశ నిర్దేశాన్ని చూపేది కూడా విద్యార్థి దశ అని తెలిపారు. విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచిస్తూ నూతన అంశాలపై దృష్టి సారించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కె.వి.వి సంతోష్ లక్ష్మి సైంటిస్ట్ విశాఖపట్నం నుండి విచ్చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు అపార ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,వాటిని అందిపుచ్చుకునేందుకు సాంకేతిక విద్యాలో నిష్ణాతులు లవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గరివిడి జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను వాసరావు, గరివిడి మాజీ సర్పంచ్ బమ్మిడి అప్పలస్వామి, ఎంపీటీసీ సభ్యులు వలిరెడ్డి లక్ష్మణ, వలిరెడ్డి బాబ్జి, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏవో జి.అనిల్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర - విజయనగరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర అన్నారు.నెల్లిమర్ల నియోజక వర్గ సామాజిక సాధికార యాత్ర లో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజన్నదొర మాట్లాడారు.ఎస్ సి ఎస్టి ,బిసిల అభ్యున్నతికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా లో జరిగిన అభివృద్ధి వివరించారు. సంక్షేమానికి జగన్ పర్యాయపదంగా నిలుస్తారన్నారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ తారకరాను అశోక్ అడ్డుకున్నారని ఆరోపించారు. 200 కోట్ల తాజా అంచనాతో జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు నిధులందిస్తు న్నారన్నారు. రామతీర్థంలో దేవుని విగ్రహ ధ్వంసం జరిగినప్పుడు అప్పటి మంత్రి వెల్లంపల్లి , టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి విగ్రహాలు అందించారని చెప్పారు. రామతీర్థం కోసం కోటిన్నర నిధుం దించడం జరిగిందని చెప్పారు. 4200 కోట్లతో ఎయిర్ పోర్ట్. నిర్మాణం జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ భూముల విషయంలోటిడిపి హయాంలో వైసిపికి చెందిన 186 మందిపై కేసులు పెట్టారన్నారు. ఈ సమావేశంలో ఎస్.కోట రాజాం ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాస రావు కంబాల జోగులు, వైసిపి ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ వైవి సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు శోభ హైమావతి శోభ స్వాతిరాణి నియోజక వర్గ పరిశీల కుడు అందవరపు సూరిబాబు పాల్గొన్నారు ముందుగా వైసీపీ ఉత్తరాంధ్ర నియోజక వర్గ ఇన్చార్జ్ వైవి సుబ్బారెడ్డి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్టేజ్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో పాలవలస గ్రామంలో స్టేజ్ నిర్మాణానికి ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసి నాయుడు, సచివాలయం కన్వీనర్ బుర్లె శ్రీనివాస రావు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గారు మాట్లాడుతూ రూ.2 లక్షలు మండల పరిషత్ నిధులుతో ఈ పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లూరు రాము, సంచాన బంగారునాయుడు, అప్పలనాయుడు, రామనాయుడు, తదితరులు పాల్గొన్నారు

టీడీపీ జన్మభూమి కమిటీల పాలన నేటి పారదర్శిక పాలనకు తేడా గమనించాలి

సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రులు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : టిడిపి జన్మభూమి కమిటీల దోపిడీ పాలనకి, నేటి పారదర్శక పాలనకి ఉన్న తేడాని జనం గమనించాలని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. నెల్లిమర్ల మొయిద జంక్షన్‌లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన సామాజిక సాధికార బస్సుయాత్ర సభ మంగళవారం నిర్వహించారు. సభలో డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, మంత్రులు గుడివాడ అమర్ నాథ్, సీదిరి అప్పలరాజు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కంబాల జోగులు, శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, బొత్స అప్పల నరసయ్య, అలజింగి జోగారావు, నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబు, ప్రసంగించారు. నేడు విద్య, వైద్యం పూర్తిగా కార్పొరేట్ మయమై సామాన్యుడికి అందని పరిస్థితులను రూపుమాపి నేడు వాటిని సామా న్యులకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన భూ వివాదాలకు పరిష్కారం చూపుతూ సమగ్ర భూసర్వేకి శ్రీకారం చుట్టారని చెప్పారు. రాష్ట్రంలో పేదలకు 37 లక్షల ఎకరాల భూ పంపిణీ చేశారని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వరి పంటలో పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర - డెంకాడ : డెంకాడ మండలం అక్కివరం గ్రామం లో మంగళవారం నారు వరహాలమ్మ అనే రైతు వరి చేనులో డాక్టర్ .వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం-ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన కార్యక్రమం లో భాగంగా వరి పంటలో పంట కోత ప్రయోగం చేయడం జరిగింది. 5లి5 ప్లాట్ కు గాను 0.85 గ్రాములు గా దిగుబడి వచ్చింది. ఈ ప్రయోగానికి పర్యవేక్షణ అధికారిగా గౌరవనయులైన జిల్లా వ్యవసాయ అధికారి .టి రామారావు గారి సమక్షంలో పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. దిగుబడి అంచనా 13.77 కేజీ ఏకరనికి నమోదు చేయడం జరిగింది.పై కార్య క్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2023 వంట కాలానికి మండలంలో సరివడ వర్షపాతం నమోదు అవ్వని కారణంగా పంట దిగుబడులు ఆశించిన రీతిలో లేవు అని తెలియజేశారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రతి రైతు భరోసా కేంద్రం లో గల వ్యవసాయ సహాయకులును క్షేత్ర స్థాయి పరిశీలన చేసీ నష్టం వాటిల్లిన ప్రతి రైతు యొక్క వివరములు సేకరించమని దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలియజేశారు కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పి.నిర్మల కేకే.నాయుడు గ్రామ రైతులు మరియు పెద్దలు పాల్గొన్నారు.

అనుభవజ్ఞులైన చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్పష్టం చేశారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో 'బాబు ష్యూరిటి- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం' ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో యూనిట్ ఇంఛార్జి డోకుల అచ్చెం నాయుడు, బూత్ కన్వీనర్ కోరుకొండ సూర్యనారాయణ మూర్తి (బుజ్జి) సారథ్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణలి సౌకర్యం, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా లిసురక్షిత మంచినీటిలి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం, యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు, బీసీలకు రక్షణ చట్టంలి తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, బోనంగి జ్యోతి, గొర్రిపాటు రోహిణీ కుమార్, గోపాలపల్లి మాజీ ఎంపీటీసీ వన్నె శివ రామకృష్ణ, యూనిట్ ఇంఛార్జి డోకుల అచ్చెంనాయుడు, బూత్ కన్వీనర్ కోరుకొండ సూర్య నారాయణమూర్తి (బుజ్జి),సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మిడతాన త్రినాథ్, టిడిపీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

సీఎస్సి అకాడమీతో మిరికల్ ఇంజనీరింగ్ కళాశాల అవగాహన

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలో ముక్కాం సమీపంలో ఉన్న మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాల, సి.ఎస్.సి అకాడమీ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ భారత ప్రభుత్వం సంయుక్తంగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమంతో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీలో ఆధునిక అభివృద్ధికరణ గురించి వివిధ కోర్సులను ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా బోధించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ అర్జున్ రావు తెలిపారు. అలాగే మిరాకిల్ కళాశాల విద్యార్థులందరికీ స్ప్రింగ్ బోర్డ్ ప్లాట్ ఫామ్ ద్వారా అత్యాధునికమైన కంప్యూటర్ కోర్సులు, ఎలక్ట్రానిక్ కోర్సులు, జాబు ఓరియెంటెడ్ కోర్సులు నేర్పబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లా డుతూ ఇటువంటి అవగాహన ఒప్పందములు విద్యార్థులకు విజ్ఞానం, అభివృద్ధి పరంగాను, ఉద్యోగ పరంగాను ఎంతగానో దోహద పడతాయని తెలియజేశారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో కళాశాల కృత్రిమ మేధస్సు విభాగాధిపతి డాక్టర్ ఎస్ శ్రీధర్, కళాశాల టిపిఓ జగజీవన్ రావు పాల్గొని సిఎస్సి అధికార ప్రతినిధి వై. రామ్మోహన్ రావు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

పాడి రైతులకు ప్రభుత్వ సహాయం అందాలి

విశాలాంధ్ర - జామి : పాడి రైతులకు ప్రభుత్వం పరంగా వచ్చే సహాయాన్ని పూర్తి స్థాయిలో అందేలా చూడాలని పశుసంవర్ధకశాఖ డిడి వైవి.రమణ సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని జామి వెటర్నరీ ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా ఆసుపత్రిలో అందజేస్తున్న సేవలను అడిగి తెలుసు కున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రుసెల్లోసిస్ వాక్సినేషన్ ఆన్‌లైన్ చేయాలని, అలాగే ఆడ దూడలు పుట్టే విదానంపై రైతులకు అవగాహన కల్పించాలని పశు వైద్యాధికారి ఎ.అప్పలనాయుడుకు సూచించారు. వైఎస్ఆర్ యానిమల్ హెల్త్ కార్డు, రైతులకు త్వరగా పంపిణీ చేసి ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. 75శాతం రాయితీపై గడ్డివిత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పశుకిసాన్‌క్రెడిట్ కార్డును బ్యాంకర్స్‌తో మాట్లాడి ఇప్పించాలని సూచించారు. అనంతరం మండలంలోని ఆయన జామి, కుమరాం, భీమసింగిలలో ఉన్న రైతుభరోసా కేంద్రాలను తనిఖీ చేసారు.

ఆన్లైన్ ద్వారా ఇంటి పన్ను సులభతరం

విశాలాంధ్ర - డెంకాడ : మండలంలోని పినతాడివాడ గ్రామ కార్యదర్శి మంగళవారం సచివాలయంలో గ్రామ ప్రజలతో ఇంటి పన్ను వసూలు ఆన్లైన్ ద్వారా సులభతరం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు దీని ద్వారా ఇంటి పన్ను ఆన్లైన్ చెల్లించడం వల్ల నగదు నేరుగా పంచాయతీ ఖాతాలో జమవుతుందని కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటి పన్నును ఆన్లైన్ ద్వారా చెల్లించాలని గ్రామ ప్రజలను కోరారు.

పార్వతీపురం మన్యం

పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర పాలన

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర పాలన సాగుతుందని శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే గారి 133వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయిత, అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు ఆయన సేవలు విస్తరించి భావి భారతదేశానికి ఒక గొప్ప సంస్కర్తగా నిలిచిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. అతని భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులు అని, పూలే తన మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిడేవాడలో ప్రారంభించారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. అతను అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసి అన్ని మతాలు, కులాల వారిని భాగస్వాములుగా చేసి ఒక సంగాన్నే ఏర్పాటు చేయడం జరిగినది తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, మూడు మండలాల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జే సి ఎస్ కన్వీనర్లు, వైసిపి సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, ఏఎంసీ డైరెక్టర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వార్షిక తనిఖీ చేపట్టిన పాలకొండ డిఎస్పీ



విశాలాంధ్ర - కురుపాం : కురుపాం పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీ ని పాలకొండ డిఎస్పీ జి వి కృష్ణారావు మంగళవారం ఉదయం చేపట్టారు. ఈసందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు ,దీర్ఘకాలిక కేసులు వివరాలు ఎస్ఐ సిహెచ్ ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు స్టేషన్ లో సౌకర్యాలు ,సిబ్బంది పనితీరు సమీక్షించారు. అనంతరం సిఐ సత్యనారాయణ తో కలిసి సామాజిక సాదికార యాత్ర సభాస్థలం పరిశీలించి సిబ్బంది కి పలుసూచనలు చేశారు.

పార్వతీపురం మన్యంను కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లాలో రైతులు పండించిన పంటలకు వర్షాబావం లేక పూర్తిగా పంట నష్టం వాటిల్లినందున కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మన్మథరావు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో 15 మండలాల్లో ఉన్నటు వంటి చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతుల భూములు వర్షాలు పడక అనేక పంటలు ఎండిపోయి. రైతుల కంటి కన్నీరు పెట్టించింది. బంగిక సంవత్సరం జూన్, జూలై నెలల్లో కొద్ది పాటి వర్షాలు పడినప్పటికీ విత్తనాలు వేసి, కొద్దిపాటి నీటితో దమ్ములు పట్టి, నారు నాటులు వేసి, కలుపులు తీసి, ఎరువుల, మందుల కొనుగోలు పెట్టుబడులకు బ్యాంకులలో ఇతర వడ్డీ వ్యాపారస్థుల వద్ద అప్పులు చేసి ఎకరాకు 40 వేల నుంచి 50 వేల వరకు పంటల మీద పెట్టుబడులు పెట్టి ఆశ, నిరాశ చెందడమైందన్నారు. ఈజిల్లాలో తోటపల్లి, వెంగళరాయ సాగర్, రావాడ రిజర్వాయర్ కాలువల్లో ఉన్న భూములు మాత్రమే పంటకు వచ్చాయని, మిగిలిన మెట్ట, భూములు, వర్షాధార భూములు పూర్తిగా పంటలు పోయినందుకు ఈ జిల్లాను కరువు ప్రాంతంగా గుర్తించి పంట నష్టపోయిన 15 మండలాల్లో రైతాంగానికి ఎంతెంత నష్టం జరిగినదో వ్యవసాయ మండల అధికారుల ద్వారా సర్వే గుర్తించి వరిపంట నష్టానికి ఎకరాకు వేల రూపాయలు, ప్రత్తి, మొక్కజొన్న వగైరా పంటలకు 70 వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా వంట నష్టపరిహారం అందించి రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడి, భరోసా నిచ్చి అన్ని విధాలుగా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎపి జిఎస్ రాష్ట్ర సమితి సభ్యులు మండంగి నరసింహులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈవి నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కూరంగి గోపి నాయుడు, జిల్లా సమితి సభ్యులు పి. మోహనరావు, సిపిఐ గుమ్మలక్ష్మీపురం మండల నాయకులు ఆరిక సుక్కు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు మొండి చేయి చూపిన జగన్

విశాలాంధ్ర - బెలగాం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు మన ప్రభుత్వం గెలిస్తే అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ పూర్తిగా డబ్బులు చెల్లిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పార్వతీపురం ఎన్జీఓ హోంలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్ మోసపూరిత వాగ్దానాలతో అందరినీ మోసం చేస్తూ అగ్రిగోల్డ్ బాధితులను కూడా మోసం చేస్తూ వచ్చారని మండిపడ్డారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి సిపిఐ అండదండలతో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని అనేక శాంతియుత పోరాటాలు జరిపి మరణించిన బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున 142 మంది బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇప్పించారన్నారు. రూ.10, 20 వేల లోపు వారికి రూ. 906 కోట్లు బాధితులకు రెండు విడతలుగా ఇప్పించడం, బాధితుల బాండ్లను నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి దీక్షా శిబిరానికి వచ్చి వారం రోజుల్లో రూ.1182 కోట్లలను, ఆరు నెలల్లో మిగిలిన వారందరికీ వడ్డీతో సహా ఇస్తానని కోర్టు సంగతి, యాజమాన్యం సంగతి నేను చూసుకుంటానని చెప్పారని కూడా అన్నారని, అలాగే చనిపోయిన బాధిత కుటుంబాలకు 10లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియాను పువ్వుల్లో పెట్టి ఇస్తామన్నారని అన్నారు. కానీ నేటి వరకు ఒక్కరికి కూడా ఒక రూపాయి కూడా ఎక్స్ గ్రేషియా చెల్లించలేదని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అగ్రిగోల్డ్ బాధితుల కార్యక్రమాలలో పార్టీ క్యాడర్ పాల్గొనమని చెప్పినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డిసెంబర్ 4 నుంచి 11వ తేదీవరకు రాష్ట్రంలో రోజుకొక నియోజకవర్గంలో సత్యాగ్రహ దీక్షలు, 15వ తేదీన మరణించిన బాధిత కుటుంబ సభ్యులతో విజయవాడలో నిరాహార దీక్ష, 18న కలెక్టర్ కార్యాల యాల వద్ద ర్యాలీ, నిరసనలు, వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం, మరణించిన బాధిత కుటుంబాలతో డిసెంబర్ 28, 29 తేదీలలో విజయవాడలో 30 గంటల దీక్షలు జరుగుతాయని తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గంలో డిసెంబర్ 7వ తేదీన, కురుపాం నియోజకవర్గంలో డిసెంబర్ 8వ తేదీన, పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ 10వ తేదీన అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు, అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెంబలి శ్రీనివాసరావు, సాలాపు అనంతరావు, నాయ కులు ఆర్. ఆదినారాయణ, బిటిఆర్ నాయుడు, ఎల్లంకి శ్రీను, బాసిగాన వెంకటరమణ (చిరు), గంగాభవాని, ఎ. శ్రీనివాసరావు, బంకురు సత్యం, గుప్తా, సిపిఐ నాయకులు మండంగి నరసింహులు, కూరంగి గోపి నాయుడు, పి. మోహనరావు, ఆరిక సుక్కు తదితరులు పాల్గొన్నారు.

నేడు కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రము లోని" సుంకరి వీదిలో కమ్యూనిటీ హాల్" (కళ్యాణ మంటపం) నిర్మాణంకు గడవ గడపకు మనప్రభుత్వం ద్వారా రూ.20 లక్షల రూపాయలను ఎమ్మెల్యే జోగారావుగారు మంజూరు చేయడంతో బుదవారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని సుంకరివీది కమిటీ సభ్యులు తెలిపారు. ఈకమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభానికి ఎమ్మెల్యే అలజింగి జోగారావు, ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) గారు, రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మండల ప్రజా ప్రతినిదులు నాయకులు విచ్చేయు చున్నారని తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు తదితర ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయంల కన్వీనర్లుతో పాటు సీతానగరం, పెదభోగిలి, అప్పయ్యపేట, బుడ్డిపేట నాయకులు తప్పనిసరిగా హాజరుకావాన్నారు.

పురంధరేశ్వరినీ కలిసిన సురగాల



విశాలాంధ్ర - పార్వతీపురం : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్సీ మోర్చా మీడియా కన్వీనర్‌గా సురగాల ఉమా మహే శ్వరరావుకు పార్టీ అధిష్టానం నియమించింది. పురంధరేశ్వరిని సురగాల కలిసి బోకె అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి ఎస్సీమోర్చాలో వలు సేవలందించిన తనను ఎస్సీ మోర్చా మీడియా కన్వీనరుగా బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆమెతోపాటు ఎంపీ జీవీఎల్ నరసింహా రావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు, రాష్ట్ర ఉపా ధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌లకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కురుపాం : ఈనెల29బుధవారం కురుపాంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న సామాజిక సాధికారి బస్సు యాత్రను నియోజకవర్గంలో ని ఐదుమండలాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాముల ,పుష్పశ్రీవాణి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు కోరారు.

రైతలను విస్మరించిన వైసీపీ : గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో, సాలూరు నియోజక వర్గ ఇన్ ఛార్జ్ శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి మక్కువ మండల పర్యటనలో బాగంగా శంబర గ్రామం మీదుగా వస్తున్న సమయంలో శ0బర గ్రామ వరి పంటను కోసే దాదాపు 20 మంది మహిళలు,సాలూరు నియోజక వర్గ ఇన్ ఛార్జ్ శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి నీ మార్గ మధ్యలో కలిసి వారు నాలుగున్నర సంవత్సరాలుగా వారు వరినాట్లు వేయడానికి, వేసిన తరువాత, వారి సుమారు 600 ఎకరాలకు ఆక్విడేక్ట్ (దోని) కూలిపోవడం వలన, దానిని ఈ వైసిపి. ప్రభుత్వం కానీ, ప్రభుత్వ పెద్దలు కానీ పట్టించు కోకపోవడం వలన, పంట బూములకు సాగు నీరందక పంటలు నష్ట పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ,గౌరవ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం జరుగుతుందని, దానిని ఏ ఒక్కరూ మార్చలే రని, మీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని మేమందరం బలపరుస్తామని చెప్తూ, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మా అందరి ఉమ్మడీ సమస్య అయిన ఆక్వి డెక్ట్ (దోనీ) నిర్మాణం చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మక్కువ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు అక్కేన తిరుపతి రావు డాక్టర్ వి .మల్లేశ్వర రావు, బుదిసెట్టి గౌరీ శంకర్ రావు సంబర గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రెడ్డి రమణ అక్కేన మన్మథ రావు మరియు గెంజి శ్రీరాములు ద్రాక్షాయిని పాల్గొన్నారు.

పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు, న్యాయవాది మజ్జి. వెంకటేష్‌ను ఆపార్టీ నియోజక వర్గ ఇంఛార్జి బోనెల. విజయచంద్ర, మాజీ శాసన మండలి సభ్యులు ద్వారపురెడ్డి. జగదీష్‌లు నియమించారు. ప్రధాన కార్యదర్శిగా నియామక కాబడిన వెంకటేష్‌ను ఆపార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి.రవికుమార్, పోలా సత్యనారాయణ, వెంకట్రావు మధు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాలూరు పురపాలక సంఘం
షార్ట్ టెండర్ నోటీసు

ఆర్.సి.నెం. 15/2023-ఇ1 తే:28-11-2023ది

సాలూరు పురపాలక సంఘమునకు సంబంధించి పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులు, GGMP నిధులు మరియు సాధారణ నిధులతో చేపట్టబోవు ఈ దిగువ చూపిన పనులకు e-Procurement ద్వారా షార్ట్ టెండర్లను ఆహ్వానించడమైనది.

మొత్తం పనులు	:	124 పనులకు
మొత్తం అంచనా విలువ	:	రూ. 118.42 లక్షలు
టెండర్ డాక్యుమెంట్లు అందుబాటు తేది మరియు సమయం	:	తే. 29-11-2023 ది ఉదయం 11:00 గంటల నుండి
టెండర్లు స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం	:	తే. 06-12-2023 ది మధ్యాహ్నం 03:00 గంటల వరకు
టెండర్లు తెరచు తేది మరియు సమయం	:	తే. 06-12-2023 ది మధ్యాహ్నం 04:00 గంటలకు

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 1) కమీషనరు - 9849905794
2) డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు - 9849906989

ఇతర వివరములకు http://tender.apeprocurement.gov.in వెబ్ సైట్ నందు చూడగలరు.

సం.//- కమీషనర్
సాలూరు పురపాలక సంఘం

ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరగాలి : కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరగాలని అందుకు సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు కీలకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. పాలకొండ నియోజక వర్గం ఎన్నికల సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారుల శిక్షణా కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు విధులు నిర్వహణ బాధ్యతాయుతంగా చేయాలని ఆయన చెప్పారు. సమస్యాత్మక (క్రిటికల్), వల్నరబుల్ గ్రామాలను గుర్తించాలని ఆదేశించారు. అందుకు కారణం అవుతున్న వ్యక్తులను గుర్తించాలని స్పష్టం చేశారు. ఇందుకు వివిధ వర్గాల నుంచి పూర్వ పరిస్థితులను సేకరించడం అవసరమని, అటువంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు భయభ్రాంతులకు లోనుకాకుండా, ధైర్యంగా, ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో మావోయిస్ట్ ప్రభావం, రౌడీల ప్రభావం, ఇతర శక్తుల ప్రభావం గమనించాలని స్పష్టం చేశారు. ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకొనుటకు ప్రభావితం చేసే వ్యక్తులను గుర్తించాలని పేర్కొన్నారు. ఓటు వేయుటకు నగదు, బహుమతులు ఇవ్వడం వంటి అంశాలను గుర్తించాలని., ఓటును వేయకుండా ఎవరైనా భయ భ్రాంతులకు గురి చేయడం, బెదిరించడం, ఓటు వినియోగించుకోరాదని ఆదేశించడం వంటి అంశాలను గుర్తించడం ముఖ్యమని ఆయన వివరించారు. ఒక వర్గాన్ని ఉద్దేశ్యపూర్వకంగా లక్ష్యంగా చేయడం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక ప్రదేశాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారాదని, ఓటర్లను ప్రభావితం చేసే వారిని కస్టడీలోకి తీసుకోవచ్చని అన్నారు. ఎన్నికల విధులను పూర్తి అప్రమత్తతతో చేపట్టాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. సెక్టార్ అధికారులు ముందుగా తమ ప్రాంతాలలో పర్యటించి, పూర్తి సమాచారం సేకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు తోడ్పడాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో అలక్ష్యం వహించరాదన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను తు.చ తప్పక పాటించాలని స్పష్టం చేశారు. ఎన్నికల శిక్షణ విభాగం నోడల్ అధికారి, కెఆర్ఆర్సి ఎస్డిసి జి. కేశవనాయుడు శిక్షణను నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మక అమలు చేస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని డిసెంబర్ 15 నుండి జనవరి 24 వరకు జరుగు కార్యక్రమాన్ని సామాన్యత సచివాలయ సిబ్బంది జయప్రదం చేయడానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ పట్టణ పరిధిలో గల వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీలకు, పట్టణంలో గల వివిధ పాఠశాలల పిఈటిలకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూఈ కార్యక్రమం వార్డుల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తారని తెలియజేశారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో మరియు బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. క్రికెట్ కొరకు 11 నుండి 16 మంది, కోకో కొరకు 9 నుండి 15 మంది, కబడ్డీ కొరకు 7 నుండి 12 మంది, వాలీబాల్ కొరకు 6 నుండి 12 మంది, షటిల్ కొరకు ఇద్దరు చొప్పున క్రీడాకారులు ఉండాలని తెలియజేశారు. అన్ని పోటీలకు స్త్రీలకు మరియు పురుషులకు ప్రవేశం కలదని, కనీస వయస్సు ప్రామాణికం 15 సంవత్సరాలని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ నవంబర్ 27 నుండి డిసెంబర్ 13 వరకు ఉంటుందని, ప్రతి క్రీడాకారుడు రెండు పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు, ఈ పోటీలు డిసెంబర్ 15వ తేదీ 2023 నుంచి జనవరి 24, 2024 వరకు నిర్వహించబడతాయని తెలియజేశారు. నియోజకవర్గ స్థాయిలో మొదటి బహుమతి 20 వేల రూపాయలు కాగా రెండో బహుమతి 10 వేల రూపాయలు అని, జిల్లాస్థాయిలో మొదటి బహుమతి ఒక లక్ష రూపాయలు ,రెండవ బహుమతి 50 వేల రూపాయలు- అని, రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి 5 లక్షల రూపాయలు రెండవ బహుమతి 3 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయని తెలియ జేశారు. పట్టణంలో గల యువతీ యువకులు అందరూ వారికి ప్రావీణ్యం ఉన్న ఆటలో సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఆడుదాం ఆంధ్ర పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు.

సంస్కృత పాఠశాలకు దాతల సహకారం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం జిల్లా పరిషత్ సంస్కృత ఉన్నత పాఠశాలకు దాతలు 35వేల రూపాయలతో 14 o20 అడుగుల గచ్చు నిర్మాణం, 10 టీచర్ టేబుల్స్ పాఠశాలకు అందజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బ్రహ్మశ్రీ వేమకోటి నరహరశాస్త్రి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు మంచిపల్లి శ్రీరాములు మాస్టారు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. హేమ సుందర్ నాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా జెబి తిరుమలా చార్యులు వ్యవహరించారు. సాలూరు పట్టణానికి చెందిన అజ్ఞాత రియల్ ఎస్టేట్ వ్యాపారి 20వేల రూపాయలను, బలిజిపేట గ్రామానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త వెలిది సుబ్బారావు రెండు టేబుల్స్, బలిజిపేట గ్రామానికి చెందిన యువ నాయకుడు బండారు శ్రీనివాసరావు 2500, సాలూరు సంస్కృత పండితులు హరిచందన్ మాస్టారు 5000 రూపాయలు, పార్వతీపురం వాసవి క్లబ్ 3,500 తరపున వరద ఉదయ్ కుమార్ (వైష్ణవి జ్యూయలర్స్) 3,500 అందజేశారు. ప్రజా నాయకులు ఆకుల శ్రీనివాసరావు ఐఆర్ డబ్ల్యుఎ - ఎన్జీవో సంఘం సభ్యులు గణేష్ పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : డిసెంబర్ 1 వ తేదీ నుండి 3వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో సబ్ జూనియర్, క్యాడిట్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలు జరుగుచున్నవి.ఈ పోటీలకు బొబ్బిలి నుండి ముగ్గురు క్రీడాకారులు పాల్గొంటున్నారు. వీరు ఈనెల 18, 19 తేదీల్లో తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ పోటీలకుఅర్హత సాధించారు బొబ్బిలికి చెందిన బి.గౌతమీ, ఎస్.జాజిలి, డీ.ఆదిత్య వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారు అని సీనియర్ తైక్వాండో కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు.ఈ క్రీడాకారులును బొబ్బిలి తైక్వాండో క్లబ్ అధ్యక్షులు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన అభినందించారు. జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించి బొబ్బిలి కి మంచి పేరు తీసుకురావాలని దీవించారు. ఈ క్రీడాకారులు జిల్లా తైక్వాండో సెక్రటరీ చేలికాని వేణుగోపాల్ రావు ఆధ్వరియంలో జాతీయ స్థాయిలో పాల్గుంటున్నారు అని కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు.

చంద్రబాబును గెలిపిస్తే సంక్షేమ పథకాలు రద్దు

విశాలాంధ్ర - వేపాడ : పేదలకు ధనికులకు మధ్య జరిగే యుద్ధంలో చంద్రబాబును గెలిపిస్తే సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ రద్దు చేయడం ఖాయమని జడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు అన్నారు. మండలంలోని బల్లంకి గ్రామంలో మంగళవారంపై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం లో భాగంగా గ్రామానికి మంజూరు చేసిన సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పార్టీ కమిటీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకుల ప్రమేయం లేకుండా ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకుండా అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రంలో పేదరికం పోతుందన్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కస్తూరి తదితరులు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి మంజురు చేసిన పథకాలు అందుకుంటున్న పేదవర్గాల ప్రజలంతా వైసీపీ కి అండగా నిలవడమే కాకుండా ప్రతిపక్షాలు చెబుతున్న అబద్దాలను తిప్పి కొట్టే విధంగా వైసిపిని గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసారు. పల్లె నిద్ర కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి పథకాలపై ఆరా తీసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి ఉమా,సచివాలయం సిబ్బంది, వైసీపీ నాయకులు బల్లంకి కనకరాజు, బొడ్డు శ్రీనివాసరావు, నోకిరెడ్డి తాతారావు, బానాది సర్పంచ్ కర్రి యశోద, పిఏసీఎస్ అధ్యక్షులు వేచలపు రామ్మూర్తినాయుడు, బీల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యం వెలికితీతకే ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - గజపతినగరం : యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం జగన్ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు మంగళ వారం వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా డిసెంబర్ 15 నుంచి సుమారు 44 రోజులు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం వివిధ దశలలో ఉంటాయని గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువతీ యువకులు క్రీడా నైపుణ్యం పెంచుకునేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు ఇంకా ఏమైనా అవసరమైతే సహకారం అంది స్తామని మళ్లీ మిస్ అయితే ఇబ్బంది పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు వైసిపి మండల అధ్యక్షులు బోడి వెంకట్రావు వైసీపీ నాయకులు బెల్లాన తినాధరావు మండల సురేష్ కర్రీ రాము నాయుడు కర్రీ నానాజీ మండల లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

రహదారిలో మురికి కాలువ నుంచి విముక్తి కల్పించండి

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం మండలం లోని పురిటిపెంట న్యూ కాలనీ ఎక్సైజ్ స్టేషన్ వీధి ముఖ ద్వారం వద్ద మురికి రహదారిపైకి వస్తుందని ఆ వీధి వాసులు మంగళవారం వైసీపీ కార్యాలయంలో శాసన సభ్యులు అప్పల నరసయ్యకు వినతి పత్రం అందజేశారు రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మురుగునీరు స్తంభించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

వైద్య కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళ వారం ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ కట్టమణి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని అన్నారు. ఏ వృత్తిలో రాణించడానికి అయినా అంకిత భావం, కృషి, పట్టుదల అవసరమని పేర్కొన్నారు. అనంతరం కట్టమణిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూరింటెండెంట్ డాక్టర్ అనిలా సునందిని, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - భోగాపురం : జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, డాక్టర్ ఎ.విశ్వేశ్వర రావు మంగళ వారం పోలిపల్లి పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి దస్త్రాలను పరిశీలించారు. అనంతరం పోలిపల్లి రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ నుండి అందుతున్న పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో పోలిపల్లి సర్పంచ్ కర్రోతు వెంకట రమణ, సహాయ సంచాలకులు డాక్టర్. ఉమా శంకర మహాపాత్రో, పోలిపల్లి పశువైద్యాధికారి డాక్టర్. కమల కుమారి, రైతులు, పోలిపల్లి పశువైద్యశాలలో శిక్షణ పొందుతున్న డిప్లమో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి సమ్మె

విశాలాంధ్ర - గజపతినగరం : సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు సమ్మె చేయనున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షులు వి.లక్ష్మి అన్నారు మంగళవారం గజపతి నగరం మండలంలోని సెక్టార్ అంగన్వాడీలు నిరసన తెలిపి సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. డిసెంబర్ 1 నుండి 5 వరకు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు 6 న అంబేద్కర్‌కు వినతి 8 నుండి సమ్మె చేస్తారని తెలిపారు ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎం.సుభాషిని నాయకులు నాగమణి పార్వతి సూర్య కుమారి అనురాధ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర ను విజయవంతం చేయాలి : ఎంపీడీఓ రత్నం

విశాలాంధ్ర - మెరకముడిదాం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ను క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి. ఎం రత్నం పిలుపునిచ్చారు. మంగళవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై గ్రామకార్యదర్శులు కు, వెల్ఫేర్ అసిస్టెంట్ లుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎం రత్నం మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఖోఖో, కబాడీ, వాలీబాల్, బ్యాడ్మింటిన్, క్రికెట్ మొదలుగు ఆటలు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు 1902 స్పందన కాల్ సెంటర్కు గాని సచివాలయం లో గాని పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. క్రీడలులో పాల్గొన్న క్రీడాకారులు డిశంబర్13వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు 15 సంవత్సరాలు దాటిన వారు అర్హులని ఆమె అన్నారు.ఈ పోటీలు మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉంటాయని ఆమె తెలిపారు. ఈ క్రీడల్లో ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొనకూడదని అన్నారు. ఒక వ్యక్తి రెండు క్రీడల్లో పాల్గొనుటకు అర్హులు అని ఆమె అన్నారు. ఆటలు పోటీలు డిశంబర్ 15 ప్రారంభించటం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గం స్థాయిలో మొదటి బహుమతి 35 వేలు, ద్వితీయ 15 వేలు, తృతీయ బహుమతి 5 వేలు ఇవ్వటం జరుగుతుందని అన్నారు. అలాగే జిల్లా స్థాయిలో మొదటి బహుమతి 60 వేలు, ద్వితీయ స్థానం పొందినవారికి 30 వేలు, తృతీయ బహుమతి 10 వేలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి 5 లక్షలు, రెండవ స్థానంలో వున్న జట్టుకు 3 లక్షలు, మూడవ స్థానం పొందిన జట్టుకు 2 లక్షలు రూపాయిలు ప్రభుత్వం అందజేయటం జరుగుతుందని ఆమె తెలిపారు. అందువలన మండలంలో వున్న 29 పంచాయతీలుకు సంబంధించిన క్రీడాకారులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాబట్టి గ్రామాల్లో క్రీడాకారులును గుర్తించి రిజిస్ట్రేషన్ చేయాలని గ్రామకార్యదర్శులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి పుష్పారావు, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలి

విశాలాంధ్ర - బెలగాం/గరుగుబిల్లి : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేసే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన గరుగుబిల్లి మండలం వల్లరిగుడబ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను మంగళవారం తనిఖీ చేశారు. వైద్య పరీక్షల కొరకు అక్కడకు వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రికార్డులో నమోదు చేసిన రోగుల ఆరోగ్య తనిఖీలు, పరీక్షల వివరాలు పరిశీలించారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు అదేవిధంగా సీజనల్ గా సోకే అనారోగ్య లక్షణాలతో గుర్తించిన వారికి అందజేసిన చికిత్స వివరాలు పరిశీలించారు.104 వాహనంలో గర్భిణీలకు, హృద్రోగ సమస్యలున్న వారికి తీసిన ఈసిజి నివేదికలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ జగన్మోహనరావు వైద్య సిబ్బందితో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పిల్లల ఆరోగ్య పరిశీలన చేశారు. పిల్లల్లో న్యూమోనియా తదితర శ్వాస సంబంధ సమస్యల నివారణకు సంబంధించిన సాన్స్ కార్యక్రమం పక్కగా నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఐదేళ్ళ లోపు పిల్లల్లో వ్యాధి లక్షణాలు గుర్తిస్తే వెంటనే చికిత్స అందజేసి, తీవ్రతను బట్టి ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య వివరాలపై ఆరా తీసి రక్తహీనతకు గురికాకుండా ఐరన్ మాత్రలు వేయించాలన్నారు.పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కె. సాగర్ వర్మ, సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది ఈశ్వరమ్మ, మౌనిక, ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, రామకృష్ణ, 104 సిబ్బంది దుర్గారావు, అనిల్, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

రఘురాజు పాదయాత్రకు సంఘీభావం తెలిపిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - వేపాడ : ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆయన స్వగ్రామం బొద్దవర నుంచి తిరుమల వరకూ జయహో జగనన్న పేరిట చేపట్టిన పాదయాత్ర మంగళ వారం నాటికీ 20రోజులు పూర్తి చేసుకొని 21వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో వేపాడ మండలంలోని వైసీపీ నేతలు ఆయనకు సంఘీభావం తెలిపారు. మంగళవారం నాటికి 400 రోజుల పాదయాత్ర పూర్తి చేసుకోగా మండలానికి చెందిన ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, వైసీపీ నేతలు డిఎమ్ నాయుడు (మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు) అరిగిపాలెం మాజి ఎంపీటీసీ దుల్ల వెంకటరమణ, సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉగ్గిన శ్రీను, చామలాపల్లి సర్పంచ్ కోలా సతీష్, వల్లంపూడి ఉప సర్పంచ్ రుద్ర వెంకటరావు, దండుపాటి సత్తిబాబు, బుద్ధ కృష్ణ, గోకేడ సత్యం నాయుడు, తంటాల అప్పలనాయుడు, అడపా హరీష్,అల్లబోని పైడిబాబు, చామంతుల గంగాధర్, జోడి అక్కయ్య,డాక్టర్ కిషోర్,సీతంపేట శ్రీను,సోంపురం మల్లేశ్వరరావు ఉపసర్పంచ్ జొన్నవల్లి తదితర వైసీపీ నాయకులు 12 కార్లుపై విజయవాడ తరలివెళ్లి రఘురాజుకు సంఘీభావం తెలిపారు. విజయవాడ విచ్చేసి పాదయాత్రలో పలుపంచుకున్న వైసీపీ నేతలందరికి ఇందుకూరి ధన్యవాదములు

సరైన ఆహార నియమాలు వల్ల రోగాలు దూరం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సరైన ఆహార నియమాలు పాటించడం వల్ల అనేక జబ్బులు రాకుండా బయటపడవచ్చు అని ప్రముఖ చిన్నపిల్లలు వైద్య నిపుణులు డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ని పేగు నిన్ను వేధిస్తుంది అనే అంశంపై రోటరీ మెంబెర్స్ కి ఏర్పాటు చేసిన అవగహన సదస్సు లో ఆయన మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యం బాగుండాలి కొన్ని కనీస నియమాలు పాటించాలి అని తెలిపారు. అందులో ముఖ్యంగా రాత్రి ఏడు గంటలు లోపు ఆహారం తీసుకోవాలి అని, ఏడూ గంటలు తర్వాత ఎటువంటి కాఫీ, టి,పాలు, జ్యూస్ లాంటివి సేవించకూడదు అని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఇలాంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తుడడం ఆందోళన కలిగిస్తోంది అని తెలిపారు. కబ్బాట్టి తల్లిదండ్రులు నుండి ప్రతి ఒక్కరు కూడా మంచి ఆహార నియమాలు, ఆరోగ్య నియమాలు తీసుకోవడం వల్ల అనేక జబ్బులు నుండి దూరం అవ్వడంతో పాటు ఆరోగ్యం గా జీవించే అవకాశం ఉంది అని తెలిపారు. ముఖ్యంగా ఇంటిలో వండిన ఆహారం తీసుకోవడం, ప్లాస్టిక్ కవర్స్ ఉండే పదార్థాలుకి దూరంగా ఉండడం ఎంతో మేలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ ఐ.కృష్ణ శాంతి, కార్యదర్శి నిత విజ్వని, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పోల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు సీఎం కావాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నగరంలోని 10, 14, 22, 38 డివిజన్లలో జరిగింది. ఆయా డివిజన్ల పరిధిలో ముందుగా లబ్దిదారులకు ఇంత వరకు ప్రభుత్వం తరపున అందిన సంక్షేమ పథకాలు వివరిస్తూ డిస్ ప్లే బోర్డులను స్థానిక నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన్న బాధలను పాదయాత్ర ద్వారా తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఆదుకుంటారని ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా శతశాతం కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంకా మిగిలి ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు పలు రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు జగన్ ఎందుకు కావాలి అనే నినాదంతో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలకు అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జులు కోలగట్ల కృష్ణారావు, ముద్దాడ మధు, కోలగట్ల తమన్న శెట్టి, డాక్టర్ విఎస్ ప్రసాద్, అయా డివిజన్ల కార్పొరేటర్లు బవిరెడ్డి సతీష్, సంధ్యారాణి, నాయని పద్మ తదితరులు పాల్గొన్నారు.

పురంధేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పర్యటనకు విచ్చేసిన ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరిని జనసేన నేత గురాన అయ్యలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. జగన్ సర్కార్ తీరును ఎండగడుతున్న పురంధేశ్వరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జనసేన నాయకులు కాటం అశ్విని, పితాల లక్ష్మి, దుప్పాడ జ్యోతి, రాజేష్, ఎల్ రవితేజ పాల్గొన్నారు.

ఘనంగా బంగారమ్మ తల్లి పండగ

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలో పోలిపల్లి గ్రామంలో బంగారమ్మతల్లి పండగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. నెల్లిమర్ల టి డి పి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు, మండల టిడిపి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. పాడి పంటలు సమృద్ధిగా పండి అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్ధించామని తెలిపారు. గ్రామస్తులు అమ్మవారికిపసుపు, కుంకుమలు దూప, దీప, ఇష్ట నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు చిత్తు

ట్రైనీ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మత్తు పదార్థాలైన గంజాయి వినియోగం, రవాణా, నాటుసారా తయారీ, అమ్మకాలు వలన జీవితాలు చిత్తు అవుతున్నాయని వాటికి దూరంగా ముఖ్యంగా యువత ఉండాలని, తమ ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ట్రైనీ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్ సూచించారు. ఎస్.కోట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసుల ఆధ్వర్యంలో ఎస్.కోట మండలం, కొత్తూరు గ్రామంలో మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై పరివర్తన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ త్రివినాగ్, ఎస్ఈబీ ఏఎస్పీ ఎస్.వెంకటరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగం, అమ్మకాలు లేని గ్రామంగా కొత్తూరు గ్రామం నిలవాలని పిలుపునిచ్చారు. గంజాయి వంటి రవాణా కేసుల్లో ఇరుక్కుంటే ఆర్థికంగా కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని హెచ్చరించారు. సీఐ ఎస్.ధర్మారావు మాట్లాడుతూ ఎస్.కోట, జామి మండలాల్లో అనేక అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజల్లో మార్పు తీసుకొచ్చామని తెలిపారు. ఇక ఎక్కడైనా గ్రామాల్లో ఒకటి అరా నాటుసారా తయారీ, అమ్మకాలు వంటివి ఉన్నట్లయితే వెంటనే విడిచి పెట్టాలని, లేని పక్షంలో కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డీటీఎఫ్ సీఐ రాజేశ్వరి తదితరులున్నారు.

10 లీటర్ల లోపు మద్యంతో పట్టుబడిన కేసుల తొలగించేందుకు చర్యలు

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అదనపు ఎస్పీ ఎస్.వెంకటరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో సెబ్ మరియు పోలీసులకు 10లీటర్ల లోపు మద్యంతో మొదటిసారి పట్టుబడిన నిందితులపై కేసులను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లుగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎస్. వెంకటరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో స్పెషల్ఎన్ఫోర్స్మెంటు బ్యూరో కమీషనరు ఎం.రవి ప్రకాష్, ఐపిఎస్ ఉత్తర్వులను జారీ చేసారన్నారు. ఈ సందర్భంగా సెబ్ అదనపు ఎస్పీ ఎస్. వెంకటరావు మాట్లాడుతూ - జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు మరియు సెబ్ పోలీసులు తే.16-05-2020 ది నుండి తే.29-08-2023 ది మధ్య కాల వ్యవధిలో నమోదు చేసి, మొదటిసారి నేరంకు పాల్పడిన వ్యక్తులకు మాత్రమే ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు వర్తిస్తాయన్నారు. ఈ తరహా కేసుల్లో ఇప్పటికే 693 కేసులను తొలగించడం జరిగిందన్నారు. ఇంక 1047 కేసులు దర్యాప్తు దశలోను, కోర్టు విచారణలో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. గుర్తించిన కేసుల్లో నిందితులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసి, నిర్దేశించిన కాంపౌండింగు ఫీజు చెల్లించినట్లయితే, వారిపై దర్యాప్తులో ఉన్న కేసులు లేదా కోర్టు విచారణలో ఉన్న కేసులను తొలగిస్తామన్నారు. ఇలా తొలగించిన కేసుల్లో నిందితులు జరిమానా చెల్లించినప్పటికీ, నేరం చేసినట్లుగా పరిగణించడం జరగదని స్పష్టం చేసారు. 10 లీటర్ల లోపు ఐ.ఎం.ఎఫ్.ఎల్.తో మొదటిసారి పట్టుబడితినే వారిపై నమోదైన కేసులను తొలగించుట జరుగుతుందన్నారు. ఈ తరహా కేసుల్లో డ్యూటీ పెయిడ్ లిక్కరు కేసుల్లో పట్టుబడిన మద్యం విలువకు మూడు రెట్లు, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కరు కేసుల్లో పట్టుబడిన మద్యం విలువకు ఐదు రెట్లు నగదు కాంపౌండింగ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని సెబ్ తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశంను సద్వినియోగం చేసుకోవడం వలన కేవలం కాంపౌండింగు ఫీజును చెల్లించడంతోనే వారిపై నమోదైన కేసును పూర్తిగా తొలగించుకోవచ్చునన్నారు. అంతేకాకుండా, కోర్టు ప్రాసిక్యూషను ఎదుర్కొనకుండాను, న్యాయవాదుల సహకారం లేకుండానే ప్రాథమిక స్థాయిలోనే కేసుల నుండి ఉపశమనం పొందవచ్చునన్నారు. కావున, అర్హత కలిగిన నిందితులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సంబంధిత పోలీసులు లేదా సెబ్ వారిని సంప్రదించి, వారిపై నమోదైన కేసులను తొలగించుకొనేందుకు చొరవ చూపాలని సెబ్ కోరారు. జిల్లాలో నాటుసారా, మద్యం అక్రమ రవాణ, గంజాయి నియంత్రణకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సమర్ధ వంతంగా పని చేస్తున్నదని, డ్రగ్స్ వినియోగం కలిగే అనర్థాలను ప్రజలకు, విద్యార్థులకు వివరించి, అవగాహన కల్పించేందుకు కళాశాలలు, ముఖ్య కూడళ్ళలో కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నాటుసారా, గంజాయి, మద్యం, డ్రగ్స్ నియంత్రణకు సమాచారం టోల్ ఫ్రీ నంబరు 14500 అందించాలని ప్రజలకు సెబ్ విజ్ఞప్తి చేసారు. సెబ్ అదనపు ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో విజయనగరం సెబ్ 1వ పట్టణ సిఐ బి. మధు కుమార్ పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ఆమెకు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నడికుదుటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక వై జంక్షన్ వద్ద ఘన స్వాగతం గజమాలతో పలకడం జరిగింది. అనంతరం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాల అయిందన్నారు. దేశంలో ప్రజలు సుపరిపాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి 5వ స్థానంలో నిలబెట్టడం జరిగిందన్నారు .దేశానికే కాకుండా యువత నైపుణ్య శక్తి ప్రపంచ దేశాలకు అవసరమన్నారు. దేశంలో 35 సంవత్సరాల లోపు యువత 40 శాతం ఉన్నారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా నిధులు అందించి సహకారం చేస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పదంలో దేశాన్ని నిలబెట్టాలని చూస్తుందన్నారు. అప్పులతో కూరుకుపోయిన ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు వారి పీఎఫ్ డబ్బులు కూడా వాడుకోవడం జరుగుతుందని మండిపడ్డారు. అవినీతితో కూలిపోయిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వారి అనుచరులు జేబులు నింపుకుంటు న్నారన్నారు. ఇసుక మైనింగ్ మద్యం వ్యాపారాలతో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తూ సామాజిక సాధికార యాత్ర చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ హక్కు ఉందని ప్రశ్నించారు. ఎస్సీ బీసీలకు ఉన్న పథకాలను ఎత్తివేసారన్నారు రాష్ట్రంలో బాపట్ల చిత్తూరు ఇంకా అనేక చోట్ల దాడులు జరుగుతున్నాయన్నారు. బీసీ కులాలకు చట్టబద్ధత కల్పించింది కేంద్రం ఒక ఎస్టీ మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపి కె దక్కుతుందన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదు లక్షల 5,81,292 మందికి ఉచిత బియ్యం పంపిణీ చేస్తుంది కేంద్రం ఆ కేంద్రం ఇస్తున్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేళ్ళపై జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్ పెట్టుకొని పంపిణీ చేయడం అత్యంత దారుణం అన్నారు. జిల్లాలో జీవనధులైన వంశధార నాగావళి నదిలో ఇసుక మాఫియా జరుగుతుంది అన్నారు. తోటపల్లి రిజర్వాయర్ 1,80,000 ఎకరాలకు జలాలను అందించేది అది ఇప్పుడు పూడికలతో నిండిపోయింది అన్నారు జిల్లాలో గ్రానైట్ మైనింగ్ మాఫియా ఎక్కువైపోయింది అన్నారు మొన్న చీపురుపల్లిలో టెండర్లకు ఆహ్వానిస్తే ఎవరిని ముందుకు రానివ్వకుండా ఈ అధికార ప్రభుత్వ నాయకులే దక్కించుకున్నారన్నారు జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీలు మూతపడితే వాటిని తెరిపించకుండా జిల్లా వాసులకు అన్యాయం చేస్తున్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బవిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు మన్నెం సురేష్, బొబ్బిలి శ్రీనివాసరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్ల నవీన్ కుమార్ , విజయనగరం సౌత్ మండల అధ్యక్షులు ఇప్పిలి గోపాలకృష్ణ, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

జనసేనతోనే మార్పు తథ్యం
లోకం మాధవి

విశాలాంధ్ర - భోగాపురం : నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి లోకం మాధవి మండలంలో గాలి పేట గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పెద్దలు మహిళలను కలిసి జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార ప్రభుత్వ కక్ష్యపూరిత రాజకీయాలను అడ్డుకోవలంటే ప్రజలే బుద్ధి చెప్పల న్నారు. ప్రజలు వేసే ఓటు వృధాగా ఇటు వంటి అరాచక ప్రభుత్వానికి అసలే వేయొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగ పని తీరు అసలేమీ బాగాలేదని, అర్హులైన లబ్దిదారులకు పథకాలు చేరటం లేదు. వృద్ధులకు మరియు వితంతువులకు పెన్షన్లు రావటం లేదు. మెరుగైన పరిపాలన, సామాజిక న్యాయం జనసేన తోనే సాధ్యం అని అన్నారు. ప్రతీ ఒక్క కుటుంబాన్ని నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ నిష్పక్షపాతంగా నేను సేవ చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును జనసేన పార్టీ గుర్తయిన గాజు గ్లాసు గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు

ఆహార సలహా కమిటీలు వేశారు.. సమావేశాలు మరిచారు..

విశాలాంధ్ర - పాచిపెంట : జర్నలిస్టులు మహిళా సంఘాలు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో... మండల స్థాయి ఆహార సలహా సంఘం కమిటీలు ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ తరఫున దండి ఏడుకొండలరావును నియమించారు. ప్రతినెల ఆహార సలహా కమిటీ సమావేశాలు జరగాలి. రేషన్ అలాట్మెంట్, పప్పులు, నూనె ఇతర సామాగ్రి వివరాలు తెలియ జేయడం. అన్ని ప్రాంతాల్లో సరుకులు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా అందుకు గల కారణాల గురించి మండల ఆహార కమిటీ ద్వారా అధికారులు గుర్తించి పరిష్కరించవలసి ఉంటుంది కానీ ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టవలసి ఉంది. ఏ గ్రామానికి ఏ వీధికి ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి ఉంది. వినియోగదారుల సమస్యలపై దండి ఏడుకొండలరావును విలేకరుల ప్రశ్నించగా ఆయన స్పందించారు. కందిపప్పు పంచదార గోధుమపిండి తదితర అలాట్మెంట్లు సగమే వచ్చాయని కొన్నిచోట్ల అందజేయడం జరుగుతుందని తెలిపారు. వాహనాల ద్వారా సరఫరా చేసే రేషన్ దాదాపు మూడేళ్లు కావస్తున్న ఒక నిర్దిష్టమైన ప్రదేశంలో నిర్ణయించిన సమయం లేకుండా సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు. అందువల్ల వినియోగదారులు ఏ ప్రదేశం నుండి సరుకులు పొందాలో అర్థం కాని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిపై అధికారులు స్పందించి వినియోగదారులకు సక్రమంగా సరుకులు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 8 వ తేదీనుండి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న నిరవధిక సమ్మెను అంగన్వాడీ లంతా పాల్గొని జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరి పిలుపునిచ్చారు. మంగళవారం సాలూరు రూరల్ అంగన్వాడీ వర్కర్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న రేషన్,ఆయిల్ సరుకుల ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.ప్రతీ నెల గ్యాస్ సిలెండర్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు.వేతనాలు పెంచడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడీ లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ వర్కర్స్ పై పని ఒత్తిడి కలిగిస్తున్న యాప్ లను రద్దు చేయాలన్నారు. సర్వీస్ లో మరణిస్తే కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. గ్రాట్యుటీ అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు, మండల అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శశికళ, నారాయణమ్మ సెక్టార్ నాయకులు పార్వతి, అరుణ, గౌరీ, సుభద్ర, తిరుపతమ్మ, రాజమ్మ,సుజాత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు
హెల్పింగ్ హేండ్స్ చీరల పంపిణీ

విశాలాంధ్ర - జామి : మండలంలోని విజినిగిరి గ్రామంలో మంగళవారం హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరల పంపిణీ చేసారు. గ్రామానికి చెందిన హెల్పింగ్ హేండ్స్ సంస్థ సభ్యులైన పట్నాలఎర్నిబాబు కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హేండ్స్ గౌరవ అధ్యక్షులు కొవ్వాడ చంద్రశేఖర్,, అధ్యక్షుడు కొవ్వాడ సన్యాసినాయుడు, కార్యదర్శి మిడతాన తాతంనాయుడు, వెంపడాపు కృష్ణ, గిరడా వెంకటరావుతో పాటు గ్రామ సర్పంచ్ కిలారి సూర్యారావు పాల్గొన్నారు.

పూలే సేవలు ప్రతీ ఒక్కరూ గుర్తుచేసుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : భారత ప్రథమ సామాజిక తత్వవేత్త,ఉద్యమకారుడు, సంఘ సేవకుడు జ్యోతిరావు పూలే ప్రతీ ఒక్కరూ గుర్తుచేసుకోవాలని రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన. ప్రసన్నకుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల. పరీక్షిత్ రాజు అన్నారు.పూలే సేవలను స్మరిస్తూ వారి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వేత్త సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించడం జరిగిందన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన ఘనతను ఒక మారు గుర్తు చేసుకుంటూ 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు%ళ18ళ28% అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరేలా చేసిన విద్యా వేత్త జ్యోతిరావు పూలే అన్నారు.ఇంతటి మహానుభావుల సేవలను ప్రతీ ఒక్కరూ గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఆలుగుబిల్లి గ్రామంలో
'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని ఆలుగుబిల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి శేషుబాబు, గ్రామ కార్యదర్శి జే అప్పారావు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ రాయవరపు చంద్రశేఖర్, కోఆర్డినేటర్ లోక్నాథ్, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖచిత్రంతో ఉన్న క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సూర్యారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ దేశంలో పేదరిక నిర్మూలనకు, గ్రామాల అభివృద్ధికి జన్ధన్ యోజన, స్వచ్ఛభారత్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబి కళ్యాణ్ అన్న యోజన, ఉజ్వల యోజన గ్రామీణ సడక్ యోజన, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన వంటి గొప్ప పథకాలు ప్రవేశపెట్టారని వివరించారు.

ఎస్ఐ రాజేష్‌కు పలువురు అభినందనలు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎం.రాజేష్ సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టినతర్వాత జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను, అదనపు ఎస్పీ డాక్టరు దిలీప్ కిరణ్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావును కూడా కలిశారు. ఇదిలా ఉండగా నూతన ఎస్ ఐ రాజేష్ ను మంగళవారం నాడు మండలంలోని పలువురు ప్రజా ప్రతినిదులు, నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మండలంలోని 21గ్రామ సచివాలయంల ఎంఎస్ పి లు కూడా ఎస్ఐను కలిసి పుష్పగుచ్ఛం, పళ్ళును అందజేసి అభినందనలు తెలిపారు. వారితో ఎస్ఐ సమావేశాన్ని కూడా నిర్వహించి రానున్న సాధారణఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని సకాలంలో తెలియ జేయాలని కోరారు. శాంతియుత వాతావరణం ఉండేలా దృష్టి సారించాలని సూచించారు.

దివ్వెల వెలుగుల్లో

విశాలాంధ్ర - భోగాపురం : చాకివలస రోడ్డులో ఉన్న స్థానిక శిరిడి సాయి ఆలయంలో భక్తులు మంగళవారం దీపోత్సవం నిర్వహించారు. దివ్వెల వెలుగుల్లో సాయినాథుని ఆలయం సరికొత్త శోభను సంతరించుకున్నది. మంగళవారం రాత్రి సాయి భక్తులు ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణమంతా దీపాలు వెలిగించారు. కార్తీక మహా దీపోత్సవంను భక్తులు ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పూజలు, హారతులు నిర్వహించారు.

సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రెడ్ క్రాస్ వ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సండిబే సీ ఫుడ్ కంపెనీకి సీనియర్ ప్రొఫె షనల్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని మూడు రోజులు పాటు నిర్వహించారు. ఈశిక్షణ పొందిన ఉత్తీర్ణులకు సెయింట్ జాన్ అంబులెన్స్ రెడ్ క్రాస్ ఢిల్లీ నుంచి వచ్చిన అధికృత ధ్రువపత్రాలను సంబంధిత కంపెనీ ప్రతినిధికి మంగళవారం ఉదయం రెడ్ క్రాస్ చైర్మన్ కె.అర్.డి. ప్రసాద్, రెడ్ క్రాస్ సెక్రెటరీ కె.సత్యం అందజేశారు.ఈ సందర్భంగా కె.ఆర్.డి ప్రసాద్,కె.సత్యం మాట్లాడుతూ ప్రథమ చికిత్స అనేది ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే సంజీవనని, ముఖ్యంగా కంపెనీలకు, ఇండస్ట్రీస్,మాల్స్ మొదలగు సీనియర్ ప్రొఫెషనల్స్ కు ఎంతో మేలు చేస్తాయని తెలుపుతూ, ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ కావాలనుకునే వారు నేరుగా కలెక్టరేట్ వద్దనున్న రెడ్ క్రాస్ జిల్లా బ్రాంచ్ ను సంప్రదించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు నెల జగనన్నకు చెబుదాం షెడ్యూలు విడుదల

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా అధికారులతో మండల స్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం ప్రజా వినతుల కార్యక్రమం నిర్వహణకు సంబంధించి డిసెంబరు నెలకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి విడుదల చేశారు. దీనిప్రకారం డిసెంబరు 6న రేగిడి ఆమదాలవలస, 13న సంతకవిటి, 20న గరివిడి, 27న జామి మండలాల్లో జరిగే వినతుల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తోపాటు జిల్లా అధికారులు హాజరై ప్రజల నుంచి వినతుల స్వీకరణ చేపడతారు. జిల్లా అధికారులంతా తమశాఖల మండల అధికారులతోపాటు తమకు ఆ మండలం నుంచి అందిన వినతుల పరిష్కార నివేదికలతో హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ఆయా మండలాల్లో ముందస్తుగా గ్రామాల ప్రజలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు సంయుక్తంగా ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు.

రేగిడి స్టేజ్ టు కాంట్రాక్టర్ నియామకంనకు అర్హత అవసరం లేదా?

విశాలాంధ్ర - వంగర : జిల్లాలో ఒక్క రేగిడి స్టేజ్ టు కాంట్రాక్టర్ నియామకానికి అర్హతతో అరసరం లేదని తెలిసింది. అధికార పార్టీ అండదండలుంటే నిబంధనలకు పాతర వేసి, నిబంధనలకు విరుద్ధంగా జిల్లా సివిల్ సప్లై అధికారి,అలాంటి వ్యక్తిని అర్హుడుగా ప్రకటించటానికి, దీనికి టెండర్ దాఖలు చేసిన, వేరే కాంట్రాక్టర్‌ను నేరుగా సివిల్ సప్లై అధికారి ఒప్పించటానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న ట్లు తెలిసింది. ఈ ప్రయత్నంలో బాగంగా నే సోమవారం నాడే కాంట్రాక్టర్ ని టెండర్ ద్వారా ఎంపిక చేయవలసి ఉన్నప్పటికీ, వాయిదావేసినట్లు తెలిసింది.ఈ టెండర్ కు వంగర మండలం నుండియే ఇరువురు వ్యక్తులు టెండర్ లో పాల్గొన్నట్లు తెలిసింది. ఇందులో ఒకరు వావిలపల్లి సూర్యనారాయణకాగా, రెండవ వ్యక్తి ఎనుగుతల వెంకట నాయుడు లు దాఖలు చేసినట్లు సంభందిత అధికారుల సమాచారం మేరకు తెలిసింది. ఇందులోనే ఒక వ్యక్తి టెండర్ లో కోడ్ చేయవలసిన వాహనాలు వివరాలు ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా ఉన్నటువంటి వాటిని పొందుపరిచినట్లు తెలిసింది. 2010 దాటిన తదుపరి విక్రయించిన వాహనాలను ఇందులో పొందుపరచ వలసిఉన్నప్పటికీ,1995 లో రిజిస్ట్రేషన్ అయిన ట్రాక్టర్ వివరాలను పొందుపర్చారు. అంతే కాకుండా మరో వాహనానికి ఫిట్ నెస్ లేదని, బిడ్ డిక్లరేషన్ ఫారం ను టెక్నికల్లో పెట్టవలసి ఉండగా, ఫైనాన్షియ ల్లో పెట్టినట్లు తెలుస్తోంది. నిబంధలకు విరుద్ధంగా టెండర్ వేసిన వ్యక్తిని డిష్ క్వాలిఫై చేయాలని అలా చేయకుండా సంబంధిత అధికారులు వత్తాసు పలుకుతున్నారనిజి సూర్యనాయణ అవేదన వ్యక్తం చేశారు. గత జూన్ లో కుదా రేగిడి సివిల్ సప్లై కాంట్రాక్టర్ కు టెండర్లు పిలిచారని, అప్పట్లో కూడా తాను తక్కువ అమౌంట్ కోడ్ చేసి అన్ని అర్హతలు తనకు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ గా నియమిచ లే?అన్ని అర్హతలు తనకు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ గా నియమిచ లేదని, ఇంతవరకూ కాలయాపన చేసి,ఇపుడుకూడ అర్హతలు లేని, నిబంధనలను పక్కపెట్టి,అధికారపార్టీ నాయకుల ఒత్తిళ్లకు ఈ టెండర్లు ద్వారా కాంట్రాక్టర్ గానియమించటానికి,తనపై ఒత్తిడి తీస్తున్నారని వావిలపల్లి సూర్యనారాయణ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేగిడి స్టేజ్ టు కాంట్రాక్టర్ కు అరు నెలల్లో రెండుపర్యాయాలు టెండర్లు పిలిచారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

విశాలాంధ్ర - నెల్లిమర్ల : సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తోన్న విద్యార్థులకు అదితం లక్ష్మణరావు అండ్ శేషమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఉపకార వేతనాలను అందజేసింది. మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు సమక్షంలో అదితం శివశ్రీ చేతుల మీదుగా ఉపకార వేతనాలను అందజేశారు. ప్రతి ఏటా ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన పేద ఇంజనీరింగ్ విద్యార్థులిద్దరికి ఈ ఉపకార వేతనాలను అందజే స్తొన్నారు. ఈ ఏడాది ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న పి.సునీల్, ఎస్.కీర్తిప్రియలకు ఒకొక్కరికి రూ.లక్ష మొత్తాన్ని అందజేశారు. నాలుగేళ్లపాటు వీరికి ప్రతి ఏటా రూ.25వేలు చొప్పున ఈమొత్తాన్ని అందజేయనున్నారు. ఈ సందర్భంగా చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్య నిమిత్తం ఆర్థిక సాయం చేయడం ద్వారా వారి కుటుంబాలు బాగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదితం శివశ్రీ మాట్లాడుతూ తన స్నేహితుడు ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు సూచన మేరకు ఈ ఉపకార వేతనాలను ప్రతిఏటా అందజేస్తొన్నామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, సిఎస్ఐఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ జి.ప్రసాద్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీడయోల్, ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ రమణారావులతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు యువత రిజిస్ట్రేషన్ చేయించుకొండి
ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి

విశాలాంధ్ర - సీతానగరం : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా డిసెంబర్ 15నుండి ఫిబ్రవరి 3వరకు 50రోజులపాటు పండుగవాతావరణంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా- ఇదిఅందరి ఆట కార్యక్రమానికి 21గ్రామ సచివాలయంల సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన విడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రామ సచివాలయాల సిబ్బందితో మాట్లాడారు. ఈకార్యక్రమం ద్వారా 15ఏళ్లు నిండిన యువతీ యువకులంటా గ్రామ/వార్డు సచివాలయంలో రిజిస్ట్రేషన్ ను నేటి నుంచి డిసెంబర్ 13వరకు లోగా చేసుకోవాలని తెలిపారు. క్రీడలద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలోని యువతలోఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, వారిలో ప్రతిభను వెలికి తీయడం, జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలో మనయువత నిలబడి ఉంచడానికి ప్రభుత్వం కల్పిస్తున్న మంచి అవకాశమని తెలిపారు. దీనిద్వారా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్‌లలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే పాటశాలలకు, సచివాలయాలకు పెద్ద ఎత్తున క్రీడాసామాగ్రి కూడా ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. అన్నివర్గాల యువతీ యువకులుఆడుదాం అంద్రాకు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయంలలో ఉన్న చదువుకున్నవారు, చదువులేని యువతీ 7వారు అర్హులేనని తెలిపారు.

కంటి శస్త్ర చికిత్సలకు రోగుల తరలింపు

విశాలాంధ్ర - జామి : కంటికి సంభందించిన శుక్లాల శస్త్రచికిత్సకు 15మంది రోగులను విశాఖలోని శంకర్ ఐఫౌండేషన్ ఆసుపత్రికి తరలించినట్లుగా జామి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.ఆర్. సామ్రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం రోగులను తీసుకువెళ్ళేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును ఆమె జామి పిహెచ్‌సినుంచి పంపించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలలో గుర్తించిన కంటి సంభందితరోగులకు వైద్యం, చికిత్స నిమిత్తం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యురాలుఎస్.నాగశ్వేత, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. అనిల్ ప్రేమ్‌కుమార్, అఫాలమిక్ సహాయకులు అనుపమ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏమి అభివృద్ధి చేశారని సాధికార యాత్ర...
తెలుగు దేశం పార్టీ నాయకులు నందివాడ కృష్ణబాబు

విశాలాంధ్ర - కురుపాం : నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కానీ సామాజిక బస్సుయాత్ర ఎందుకని టిడిపి అరుకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి ఎన్.కృష్ణబాబు ప్రభుత్వానికి ప్రశ్నించారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ కె.వి కొండయ్య ఆధ్వర్యంలో జనసేన టిడిపి ఉమ్మడి గా ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్య అయినటువంటి గుమ్మిడి గెడ్డ, పూర్ణపాడు లాభేసు వంతెన పనులు పూర్తి చేయకుండా రైతులు సమస్యలు పరిష్కరించనందుకా , నియోజకవర్గంలో ఏనుగులు గుంపు దీర్ఘకాలికంగా సంచరిస్తూ ప్రజల ప్రాణాలను , పంటలను నాశనం చేసినందుకా సామాజిక బస్సు యాత్ర చేపడుతున్నారా లేదా నిరుద్యోగ సమస్య కొట్టు మిట్టాడుతున్నందుకా ప్రభుత్వం సమాధానం చెప్పి ప్రజల ముందుకు రావాలని నియోజవర్గ కేంద్రంలో దీర్ఘకాలికంగా గుంతల మయమైన రహదారిని బస్సుయాత్ర నేపథ్యంలో గుంతలను కప్పడం విడ్డూరంగా ఉందని కావున ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని ఈ ప్రభుత్వానికి ఇంకా నాలుగు నెలల సమయం మాత్రమే ఉందని ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారని ఖచ్చితంగా ఈ వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కద్రక మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు కిమిడి రామరాజు, జనసేన నాయకులు ఎస్. వంశీ , ఉపేంద్ర, శ్రీరామ్ పాల్గొన్నారు.

వచ్చేనెల 27న జామిలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర - జామి : మండలంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని వచ్చేనెల 27న నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెలలో జరగాల్సిన ఈకార్యక్రమం అకస్మికంగా రద్దు చేసారు. తాజాగా ఈకార్యక్రమం నిర్వహించే తేదీని జిల్లా అధికారులు ప్రకటించారు. ఈమేరకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు ఈకార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎంపిడివో ఎం.సతీష్ తెలిపారు. ఈకార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.

మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర - గజపతినగరం : జ్యోతిరావు పూలే ఆశయాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు మంగళవారం వైసిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధరావు మండల సురేష్ కర్రి రామునాయుడు కర్రి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించు కుని మంగళవారం స్థానిక కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ దేశంలో కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన తొలి వ్యక్తి పూలే అని కొనియాడారు.శతాబ్దాల నాడే అణగారిన వర్గాల కోసం, స్త్రీ విద్య కోసం చిత్తశుద్ధితో ముందుకు వెళ్లిన మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజల హృదయాల్లో నేటికీ నిలిచి ఉన్నారని కొనియాడారు. వారి ఆశ యాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. సమన్యాయ సత్యశోధకులైన మహాత్మా పూలే చెప్పిన మాటలను వల్లె వేయడం కాకుండా వాటిని ఆచరించి చూపించడం జనసేన పార్టీ విధివిధానాల్లో భాగమని తెలియజేశారు.

జన సేన మూల సిద్ధాంతాల్లో ఒక్కటైన కులాలను కలిపే ఆలోచనా విధానం.. పూలే ఆలోచనలకు దగ్గరగా ఉండే సూత్రమన్నారు. ఆ మహనీయుని అడుగు జాడల్లో జనసేన ప్రస్థానం కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ జనసేన-టిడిపి సమన్వయకర్త ఆదాడ మోహన్ రావు, విజయనగరం నియోజకవర్గం జనసైనికులు ఏంటి రాజేష్, ఎమ్ .పవన్ కుమార్, గొల్లపల్లి మహేష్, పృథ్వీ భార్గవ్, అభిలాష్, మధు తదితరులు పాల్గొన్నారు

విజయనగరం టౌన్ : జిల్లా బీసీ సంఘం కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతివేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం తో గదుల వెంకట రావు మాట్లాడుతూ మహాత్ముడు కలలగన్న సమసమాజం ఒక్కటే ఏకైక మార్గమని తెలిపారు. పూలే తన జీవితాంతం బీసీల కోసం, ఎస్సీలు కోసం, ఎస్టీల కోసం, మైనారిటీల కోసం, అనాథల కోసం, బాధ తప్త హృదయాల కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేసిన మహాయోధులుని తెలిపారు. మహిళల విద్యా వికాసం కోసం. సమాన హక్కుల కోసం పోరాటం చేసిన మహా మనిషిని అన్నారు. అంటరానితనం, వివక్షత సమాజానికి మంచి చేయదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, మజ్జి అప్పారావు, కిల్లంపల్లి ఆచారి, యువత నాయకులు పట్నాల వెంకటేష్, మొదలగువారు పాల్గొన్నారు.

గజపతినగరం : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజనుల బతుకులు వెలుగులు నింపిన దీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు జ్యోతిరావు పూలే ఆశయాలను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెంక సత్యనారాయణ లెంక చిన్నమనాయుడు మజ్జి గోవింద కరుమజ్జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.